# గత రెండు సంవత్సరాల నుండి మూతపడ్డ పశు వైద్య కేంద్రాలు

**గత రెండు సంవత్సరాల నుండి మూతపడ్డ పశు వైద్య కేంద్రాలు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,(ప్రజాక్షేత్రం):** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని, తాళ్లపల్లి, చందన వెల్లి, పోతుగల్, గ్రామాల్లో గత రెండు సంవత్సరాల క్రితం నుండి పశు వైద్య కేంద్రాలు మూతపడ్డాయి, దీంతో మూతపడ్డ కేంద్రాల వైపు ఎటువంటి అధికారి గాని, నాయకులు గానీ, ఏ మాత్రం వాటి వైపు చూసిన దాఖలు కనిపించడం లేదని, ఆయా గ్రామాల ప్రజలు అధికారులపై తీవ్ర ధ్వజమెత్తుతున్నారు, గ్రామాల్లో పశువులకు, పాలిచ్చే గేదెలకు ఎటువంటి రోగాలు సంభవించినప్పటికీ పట్టించుకునే అధికారులే కరవయ్యారని, ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామాల్లో పశువైద్య కేంద్రాలు గతంలో పనిచేసేటప్పుడు పశువులకు ఏదైనా ప్రమాదం సోకిన వెంటనే పశువైద్యం కేంద్రానికి,తీసుకెళ్లి చికిత్స చేయించుకునే వారమని, ప్రస్తుతం పశు వైద్య కేంద్రాలు గ్రామాల్లో మూతపడటం వల్ల చికిత్సకు ఆమడ దూరంలో ఉన్నాయని చెప్పవచ్చు, తాళ్లపల్లి, దాని మారుమూల గ్రామాలైన, తిమ్మారెడ్డి గూడ, లక్ష్మారావు కూడా, నాగర్ గూడ, వెంకమ్మగూడ, తాళ్లపల్లి పశువైద్య కేంద్రానికి పశువులు చికిత్సకు తీసుకొని వచ్చేవారు అని, కానీ ప్రస్తుతం పశు వైద్య కేంద్రాలు మూతపడటం వల్ల తాము ఏడెనిమిది కిలోమీటర్ల దూరం వెళ్లవలసి వస్తుందని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు, అదేవిధంగా పోతుగల్, గ్రామంలో పశువైద్యశాల మూతపడటంతో దాని చుట్టూ మూడు మారుమూల గ్రామాల రైతులు తమ పశువులకు, ఏదైనా రోగాలు వస్తే ప్రైవేట్వ్యక్తులను, ఆశ్రయిస్తే అందినంత సంపాదించుకొని వెళుతున్నారు,తప్ప, వైద్యం మాత్రం తక్కువ కాక మూగజీవాలు అనేకం చనిపోయిన రోజులు ఉన్నాయి కానీ, పశు వైద్యశాల లు, మూతపడడంతో అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ దిక్కుతోచని పరిస్థితుల్లో పాలిచ్చే పాడి గేదెలు, అనేకంగా చికిత్స లేక పశువులు చనిపోతున్నాయని దీంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని, చాలీచాలని, చదువుకున్న ప్రాక్టీస్ చేసే వ్యక్తులను పిలిపించుకొని పిలిపించుకొని పశువులకు, చికిత్స చేయడంతో మృత్యువాత పడ్డాయని, వాటిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు, ముఖ్యంగా టిఆర్ఎస్ హయంలో కురుమ వారికి 25 గొర్రెలు ఒక్కొక్కరికి పంపిణీ చేసినప్పటికీ పశువైద్యశాలలు మూతపడటంతో వేరే ప్రాంతాల నుండి ప్రాక్టీస్ చేసిన వారిని పిలిపించి వైద్యం చేయించడంతో ఆ వైద్యం వికటించి ఎన్నో మూగజీవాలు మృతి చెందిన సంఘటన జిల్లాలో అనేకం చోటు చేసుకున్నాయి, అయినప్పటికీ ఈ పశు వైద్య కేంద్రాలు మూత ఎందుకు వేశారు అర్థం కావడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర ధ్వజమెత్తుతున్నారు. అదేవిధంగా చందన వెల్లి, గ్రామంలో పశు వైద్యశాల ఉన్నప్పటికీ ఆ గ్రామంలో కూడా పశువైద్యశాల మూతపడడంతో,



దాని మారుమూల గ్రామాల రైతులు తమ పశువులకు ఏదైనా రోగాలు సోకితే, ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తున్న వారిని పిలిపించుకొని వైద్యం చేసుకుంటున్నామని దీంతో వారు రెండు చేతుల డబ్బులు వారు రెండు చేతుల సంపాదన, సంపాదిస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మూతపడ్డ, పశువైద్యశాలలు ప్రస్తుతం కాంగ్రెస్ సాయం లోనైనా ఈ మూతబడ్డ పశు వైద్యశాల కేంద్రాలను తెరిపించాలని ఆయా గ్రామాల ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఇంతవరకు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పశు వైద్య కేంద్రాలు మూతపడటం, ఆచార్య కరమైనటువంటి విషయమని, పశువుల జీవితాలతో చెలగా చెలగాటమాడుతున్న ప్రభుత్వం, స్పందించి, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం మాయం లోనైనా, మూసి వేయబడ్డా పశువైద్య కేంద్రాలను తెరిపించాలని, తాళ్లపల్లి, చందన వెల్లి, పోతుగల్, గ్రామాల్లో ఉన్నటువంటి పై పశు వైద్య కేంద్రం తెరిపించి, మూగజీవాలకు వచ్చే వ్యాధుల నుండి విముక్తి చేయాలని ప్రభుత్వాన్ని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటివరకు మూగజీవాలకు చికిత్స లేక ప్రైవేట్ వ్యక్తులను అశ్రయిస్తే వారు అడిగినంత ఇవ్వు ఇవ్వవలసినదేనని, కానీ వైద్యంఏమాత్రం మూగజీవాలకు అందక చనిపోయిన సంఘటన అనేకంగా ఉన్నాయి అని రైతులు, బర్రెలు షెడ్లలో పెంచేవారు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నప్పటికీ, ప్రభుత్వం స్పందించి మూసిన పశువైద్యశాలను తెరిపించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## బిఆర్ఎస్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం.

**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి.**

**శంషాబాద్, ఏప్రిల్ 08(ప్రజాక్షేత్రం):** రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకుల సమావేశ కార్యక్రమం మంగళవారం నాడు జరిగింది. జిల్లా అధ్యక్షుడు కిషన్ రెడ్డి అధ్వర్యములో ముఖ్య నాయకుల సమావేశమయ్యారు. చలో వరంగల్ 27 ఏప్రిల్ న జరుగబోతున్న రాజతోత్సవ సభ కార్యక్రమానికి జన సమీకరణ కోరకై లక్ష్య మందితో సమావేశానికి తరాలి రావాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. రాబోయే రోజులు బిఆర్ఎస్ పార్టీ వే అని మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే వొస్తోందని అన్నారు. కావున ప్రతి ఇంటికెల్లి ప్రతి కార్యకర్తను తట్టి మీటింగ్ లో పాల్గోనే విధంగ చూడాలని దిశ నిర్ధేశించ్చారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు కిషన్ రెడ్డి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్బీ నగర్ శాసన సభ్యులు సుధీర్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి, అనంత రెడ్డి, మండల ఎంపిపి జయమ్మ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు, డీసీసీబీ డైరెక్టర్ సతీష్, ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా, సత్యనారాయణ గౌడ్, రాజశేఖర్ గౌడ్, వెంకట్ రెడ్డి, హన్మంత్ ముదిరాజ్, రాజు, జిల్లాలోని 8 నియోజక వర్గాలనుండి వొచ్చిన మండల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్యాక్స్ చైర్మన్లు, నాయకులు కార్యకర్తలు తాధీతరులు పాల్గొన్నారు.



## రైతు సేవా కేంద్రంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్.

**ఏలూరు జిల్లా ఏప్రిల్ 08(ప్రజాక్షేత్రం):** చింతలపూడి మండలం రాఘవాపురం రైతు సేవా కేంద్రంలో రబి సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆయనతో పాటు కూటమి నాయకులు, రైతు సంఘ అధ్యక్షులు, వ్యవసాయ శాఖఅధికారులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ.. నిరుపేదల పాలిట వరం

**యాస నరసింహారెడ్డి**



చౌటుప్పల్ ఏప్రిల్ 08 (ప్రజాక్షేత్రం):తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ నిరుపేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మండల ప్రచార కార్యదర్శి యాస నరసింహారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలోని రేషన్ దుకాణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యాస నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్లరేషన్ కార్డుదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రారంభించారన్నారు. ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేపట్టిందన్నారు. అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం ఉచితంగా పంపిణీ జరుగుతుందని, నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాకిటి వెంకట్ రెడ్డి, పోలబోయిన ఐలయ్య, గుండెబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కేసు ఉన్న పట్టా భూమి ని రిజిస్ట్రేషన్ చేసిన తాసిల్దార్ ఎస్తేర్ సస్పెండ్ చేయాలి.

**-పట్టాదారులకు న్యాయం చేయాలి.**
**-కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్.**

కొండాపూర్ ఏప్రిల్ 08(ప్రజాక్షేత్రం):అక్రమంగా పట్టా మార్పిడి చేసిన కొండాపూర్ పాత తాహసిల్దార్ ను ఏ. అనిత ను వెంటనే సస్పెండ్ చేయాలని పట్టాదారులకు న్యాయం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. సోమవారం, మంగళవారం కలెక్టరేట్ వద్ద పట్టాదారులు ఆందోళన దిగారు. అడిషనల్ కలెక్టర్, సంగారెడ్డి ఆర్డిఓకు సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా పట్టాదారులు మాకు న్యాయం చేయాలని ఆందోళనకు దిగారు. కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ వారికి మద్దతు తెలుపుతూ.. మాట్లాడారు.. వారి న్యాయమైన సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 194/ఆ1/2 లోని రెండు ఎకరాలు ఆరు గంటల భూమిని 2018లో బి.జయ రాములు, టి జర్నయ్య భూమి కొనుగోలు చేసి పొజిషన్ లో ఉన్నారు. దుర్గయ్య తన కొడుకు ధనరాజ్ తనను చూడట్లేదని కోర్టుకు ఆశ్రయించడంతో 2014లో దుర్గయ్యకు కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని కానీ ఆ తర్వాత ధనరాజు వేరేవారికి భూమి అమ్ముకున్నాడని ఆరోపించారు. మరో మారు భూమి అమ్మినారు అతని వద్ద 2018లో భూమి కొనుగోలు చేసిందని అన్నారు. అప్పటికి ఈసీ, పట్టా అన్ని క్లియర్ ఉన్నాయని అన్నారు. ఆ భూమి దగ్గరకు వచ్చి దుర్గయ్య గొడవ చేయడంతో కోర్టును ఆశ్రయించారని ఇప్పటికీ కోర్టులో పెండింగ్లో ఉన్నదని అన్నారు. కోర్టులో పెండింగ్లో ఉండగా కొండాపూర్ పాత తాసిల్దార్ అనిత 2025 మార్చి 23వ తేదీన అక్రమంగా పట్టా మార్పిడి చేయడం దారుణం అని అన్నారు. ఎటువంటి విచారణ లేకున్నా అని పట్టాదారులకు కనీసం నోటీసు ఇవ్వకుండానే ఏలా పట్టా మార్పిడి చేస్తారని ప్రశ్నించారు. మోసం చేస్తూ చట్టానికి వ్యతిరేకంగా పట్టాదారులకు అన్యాయం చేసి పట్ట మార్పిడి చేసిన పాత తహసిల్దార్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అమ్మకాలు కొనుగోలు జరగకుండా ఈ సర్వే నంబర్లు రెండు ఎకరాల ఆరు గంటల భూమిని బ్లాక్ లో పెట్టాలని పట్టాదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పట్టదారుల న్యాయం జరిగేంతవరకు అండగా ఉండి పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమం లో బాధితులు జైపాల్, జర్నయ్య, మాణిక్యం, జీవరత్నం, తదితరులు పాల్గొన్నారు.



## హరిదాస్ పూర్, గోపులారంకు బస్సు సర్వీసు పునః ప్రారంభం.

**కొండాపూర్ ఏప్రిల్ 08(ప్రజాక్షేత్రం):** గత నాలుగు సంవత్సరాల క్రితం నిలిపివేయబడ్డ ఆర్టీసీ బస్సు సర్వీసు మంగళవారం తిరిగి పునః ప్రారంభమైంది. మండల పరిధిలోని మల్కాపూర్, మల్లేపల్లి, గోపులారం, తెర్పొల్, మీదుగా హరిదాస్ పూర్ వరకు బస్సు నడిచేది. గతంలో అధిక వర్షాల కారణంగా గోపులారం చెరువు కట్ట తెగిపోవడం తో రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయింది. రోడ్డు లేనందున బస్సు సర్వీసు నిలిచిపోయింది. అప్పటినుండి ఆయా గ్రామాల ప్రయాణికులకు. విద్యార్థులకు చాలా ఇబ్బందుల తో ప్రయాణం కొనసాగించారు. మళ్ళీ తిరిగి బస్సు ప్రారంభం కావడం తో ఆయా గ్రామాల ప్రజలు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రేమనందం, పట్నం రత్నయ్య, కిష్టయ్య, పేట ఏలియా, మ్యాతరి భాస్కర్, అమృదీ శ్రీధర్, చాకలి కుమార్, చిన్న జ్యోతి, పుష్పమ్మ, చంద్రమ్మ, రత్నయ్య, ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్లు పాల్గొన్నారు.



## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**చేర్యాల టౌన్, ఏప్రిల్ 08(ప్రజాక్షేత్రం):** ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించాబోతున్న సభను విజయ వంతం చేయుటకు మంగళవారం నాడు చేర్యాల పట్టణంలోని రేణుక గార్డెన్ లో చేర్యాల పట్టణ మరియు చేర్యాల, కొమురవెల్లి మండలాల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ముందుగా ఈ నెల 27న జరగనున్న రజతోత్సవ సభపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత 16 నెలల కాలంలో ప్రజల ఆశీర్వాదంతోనే అసెంబ్లీ వేదికగా ప్రజల సమస్యల్ని ప్రధానంగా ప్రస్తావించానని సాధారణంగా ఒక ఎమ్మెల్యేకు అసెంబ్లీలో ఎక్కువసేపు మాట్లాడే అవకాశం తక్కువగా లభిస్తుంది. కానీ ప్రతిపక్షంలో ఉన్న తనకు, కేసీఆర్ ఇచ్చిన అవకాశంతో ప్రజల ధ్వని సభలో వినిపించగలిగాను అని కార్యకర్తలకు గుర్తు చేశారు. బీఆర్ఎస్ చేర్యాల పట్టణ మండల అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, ఆనంతుల మల్లేశం, కొమురవెల్లి మండల అధ్యక్షుడు గిస భిక్షపతి, రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాలనర్సయ్య, మాజీ ఎంపీపీ లు, మాజీ జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు గ్రామశాక అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.
- నియోజవర్గ మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్
- మున్సిపల్,ఎంపీడీఓలతో అధికారులతో సమీక్షా సమావేశం
- నిర్వహించిన సమావేశంలో అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే

**నర్సంపేట ఏప్రిల్ 08(ప్రజాక్షేత్రం):** నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోకవర్గంలోని ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్, ఎంపీడీఓలతో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. నర్సంపేట పట్టణంలో జరుగుతున్న అమృత్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో నర్సంపేట, నెక్కొండ మార్కెట్ చైర్మన్లు పాలాయి శ్రీనివాస్,హరీశ్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్, డీఈలు దేవేందర్ రెడ్డి, అజహర్, పబ్లిక్ హెల్త్ డీఈ రవీంద్రనాథ్, ఎంపీడీవోలు, ఏఈలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సత్యప్రభ ఆదేశాలతో అగ్ని ప్రమాద బాధితులకి ఆర్థిక సాయం అందించిన కూటమి శ్రేణులు

**శంఖవరం, ఏప్రిల్ 08(ప్రజాక్షేత్రం):** కాకినాడ జిల్లా శంఖవరం మండలం జి.కొత్తపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగా చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో రెండు తాటాకిళ్ళు దగ్ధమయ్యాయి. ఈ అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన గౌనగాల పార్వతి, పల్లా లోవతల్లిల కుటుంబాలు సర్వం కోల్పోవటంతో వారి కుటుంబాలను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు ఎన్డీఏ కూటమి శ్రేణులు మంగళవారం పరామర్శించారు. అగ్నిప్రమాదం సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని కూటమి నాయకులు వారికి భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బద్ది రామారావు, రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా ఈశ్వరుడు (శివ), టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్, నియోజవర్గ జనసేన నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి సింగిలిదేవి సత్తిరాజు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సీబీఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ మరియు నియోజవర్గ పొలిటికల్ అడ్మినిస్ట్రేటర్ యాళ్ళ జగదీశ్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శిపెంటకోట మోహన్, జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి దాసం శేషారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్, బద్ది వెంకటరమణ,ఈగల దేవుడు, కరణం సుబ్రహ్మణ్యం, మేకల కృష్ణ, శంఖవరం పార్టీ కార్యదర్శి ఉల్లి వీరభద్రరావు, కాకినాడ పార్లమెంట్ టిడిపి కార్యదర్శి సర్నం గోవిందు, జనసేన నాయకులు గాబు సుభాష్, తలపంటి బుజ్జి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## వైసిపి నియోజకవర్గ ఆత్మీయ సమావేశం

**రీజనల కో ఆర్డినేటర్ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.**

**ఏలూరు జిల్లా ఏప్రిల్ 08(ప్రజాక్షేత్రం):** ఏలూరులో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, రాజకీయ వ్యూహ నిపుణులు, మాజీ మంత్రివర్యులు, ఉత్తరాంధ్ర ఆశాజ్యోతి, ఉభయ గోదావరి జిల్లాల పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ మరియు ఏపీ శాసన మండలి ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సారధ్యంలో మంగళవారం ఏలూరులో జరిగిన పార్టీ సమావేశంలో ఏలూరు జిల్లా ఏడు నియోజకవర్గాల వైఎస్ఆర్సీపీ అసెంబ్లీ, మరియు పార్లమెంటు నియోజకవర్గం ఇన్చార్జిలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, అలాగే పార్టీ అనుబంధ సంస్థల అధినేతలు, పార్టీ స్టేట్ బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పాల్గొని సభను ఎంతో విజయవంతంగా నిర్వహించారు. రాజకీయాలలో గ్రామ కార్యకర్త నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎంతో క్రమశిక్షణతో ఎదిగి, ఎంతో అనుభవం గణించిన సీనియర్ నాయకులు, ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సభలో పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఈ కార్యక్రమంలో పార్టీ బలోపేతం కోసం పలు సూచనలు అందించారు. పార్టీ కార్యకర్త నుంచి నాయకులు వరకు అందరూ సమిష్టిగా పార్టీ పటిష్టకు కృషి చేస్తూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, కూటమి చేసే తప్పులపై ఎప్పటికప్పుడు పాలకవర్గాన్ని నిలదీశుస్తూ ప్రజల మెప్పును పొందాలంటూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం చివరిలో.. స్టేట్ బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నౌడు వేంకటరమణ, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ని మర్యాదపూర్వకంగా శాలువా పుష్పగుచ్చంతో చిరు సత్కారం చేసి కృతజ్ఞతాభినందనలు తెలియజేసుకున్నారు.

## చింతలపూడి ని స్వచ్ఛ చింతలపూడి గా తీర్చి దిద్దాలి..

**శాసన సభ్యులు రోషన్ కుమార్**

**ఏలూరు జిల్లా ఏప్రిల్ 08(ప్రజాక్షేత్రం):** చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ పావని ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ చేతులమీదుగా పుష్ కార్ట్స్ ప్రారంభించడం జరిగింది, చింతలపూడి లో పరిసర ప్రాంతాలను ఎల్లపుడు పరిశుభ్రం గా ఉంచాలని, చెత్త వేయడానికి చెత్త బుట్టలను మరియు పుష్ కార్ట్స్ లను ఉపయోగించాలని శాసన సభ్యులు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు,



చిట్టూరి ధర్మరాజు. సింగం ప్రసాద్, కొత్తపూడి శేషగిరిరావు, మధుబాబు విజయకుమారి, తాటిపర్తి శ్రీనివాసరావు తోట నారాయణరావు, మోహన్ రావు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

